# అకాల వర్షాల వలన దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

**మహాముత్తారం మే4 నవభూమి:** కళ్ళాల్లో ఆరబోసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అదేవిధంగా అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంటలకు నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లయ్య డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ..మహాముత్తరంలోని పిఎసిఎస్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని రైతులు వరి ధాన్యాన్ని కల్లాలలో ఆరబోసుకొని 20 రోజులు గడుస్తా ఉన్న మాయిచ్చర అచ్చినప్పటికీ కాంటాలు కాక కొనుగోలు చేయకపోవడంతో అకాల వర్షాలతో అనేకమంది రైతుల వడ్లు తడిసిపోయి నానా అవస్థలు పడుతున్నారని వారన్నారు. ఇందులో కొనుగోలు కేంద్రం నిర్వాహకుల నిర్లక్ష్యం అదేవిధంగా అధికారులు పర్యవేక్షించకపోవడమే ఈ అలసత్వానికి కారణమని వారు అన్నారు, రైతుని పట్టించుకునే నాధుడే లేకుండా పోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఈరోజు వరకు ఒక్క లోడు కూడా పంపించలేదని వారు వాపోయారు, నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే కొనుగోలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇటీవల రెండు రోజులుగా కురిసిన వర్షాలకు వరి, మొక్కజొన్న , మామిడి ఇతర పంటలు దెబ్బతిన్నాయని వాటిని జిల్లా అధికారులు వెంటనే ఆ నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం రైతులకు చెల్లించాలని లేనియెడల ఆందోళన పోరాటాలకు



పూనుకుంటామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాబట్టి మల్లయ్య, కాబట్టి మహేష్, ఇరికి రజిత, కాబట్టి రమ్య తదితర రైతులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేక నిరసనలో పాల్గొన్న వరంగల్ ఎంపీ

### వరంగల్ ఎంపి, డా.కడియం కావ్య








**జనగామ నవభూమి ప్రతినిది మే 04 :**వక్ఫ్ బోర్డు చట్టసవరణ బిల్లుకు వ్యతిరేకంగా రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రు పాషా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన శాంతియుత ర్యాలీలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య పాల్గొన్నారు. ఇస్లామియా కాలేజ్ గ్రౌండ్స్ నుండి జక్రియా ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీలో హిందూస్తాన్ జిందాబాద్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యతో లౌకిక రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఇటువంటి మతోన్మాద చర్యలుచేపడుతున్న దన్నారు.కేంద్ర ప్రభుత్వం మైనార్టీలహక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ చట్టం సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నదని, దేశ లౌకిక స్వభావానికి సవాల్ విసిరే ఇలాంటి చట్టాలను ప్రజాస్వామిక వాదులు ఖండించాలని డాక్టర్ కావ్యపిలుపునిచ్చారు.

## వేసవిదృష్ట్యా ప్రజలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తగా ఉండాలి



**జనగామ నవభూమి ప్రతినిధి మే 04 :**వేసవి తాపం రోజు రోజుకి పెరిగిపోతున్న వేళ ఎక్కువగా ఇబ్బంది పెట్టేది సమస్య వడదెబ్బనీ అధిక ఉష్ణోగ్రతలు ఉక్కపోత కారణంగా బయట పనికి వెళ్లే వారే కాక, ఇంట్లో ఉండే వృద్ధులు, చిన్నారులు కూడా వడదెబ్బకు గురయ్యేఅవకాశాలు అధికంగా ఉంటాయని, ఈనేపథ్యంలో తగిన జాగ్రత్తలు పాటిస్తే వడదెబ్బ తగలకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ,వడదెబ్బకు గురైనప్పుడు సరైనచర్యలు తీసుకోకపోతే ప్రాణాలుకూడా కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు ఈక్రమంలో శరీరానికి తగినంత నీరు అందించడంతో పాటు, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించడం వల్ల మధ్యాహ్న వేళలో బయటకు వెళ్లకపోవడం మంచిదని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో వెళ్ళాల్సి వస్తే గొడుగును వెంట తీసుకువెళ్ళడం ముఖానికి తలకుస్కార్ఫ్ టోపీ పెట్టు కోవడం వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించి చికిత్సకాలంలో తీసుకోవాలని కోరారు.వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు కలెక్టర్ వివరించారు.శరీరాన్ని హైడ్రేటెడ్గాఉంచుకోవాలని,వేసవిలోతగినంత నీరు అందించడం చాలా అవసరమని ద్రవ పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలనిముఖ్యంగా చల్లటినీరు ఓఆర్ఎస్ ద్రావణం, పండ్లరసాలు వంటివి సేవించాలన్నారు. వదులైన దుస్తులు ధరించాలని,వేసవిలో వదులుగా ఉండే వస్త్రాలను ధరించడం మంచిదని రంగుల దుస్తులను ధరించడం వల్ల సూర్యరశ్మి శరీరంపై ఎక్కువ ప్రభావం చూపుతుందన్నారు.వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులనుసంప్రదించాలని తెలిపారు.వడదెబ్బ లక్షణాలు (తలనొప్పి, విరోచనాలువైకం అధికజ్వరం, తలతిప్పడం, స్పృహ కోల్పోవడం) కనిపిస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవాలన్నారు. చిన్నారులు, వృద్ధులపై ప్రత్యేక శ్రద్ధతో,పిల్లలు, వృద్ధులు ఎండలో ఎక్కువ సేపు ఉండకూడదని వీలైనంత వరకుఇంట్లోనేఉంచడంమంచిదనిఅన్నారు.మందులు సక్రమంగా ఉపయోగించాలని ఏదైనా మందులు తీసుకుంటున్నట్లయితే వైద్యుడి సూచనల ప్రకారం మందులుతీసుకోవడం శ్రేయస్కరఆని కలెక్టర్ తెలిపారు.

## కలెక్టరేట్ సమావేశ మందిరంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలు





**మహబూబాబాద్ టౌన్ మే 4, నవభూమి ప్రతినిధి:** జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో హాజరై, భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, సిబ్బంది శ్రీనివాస్, సాగరతో పాటు ఉప్పర సంఘం నాయకులు పాల్గొన్నారు.

### జనగామ వయా పాలకుర్తి నుంచి తొర్రూరు వరకు

# సెటిల్ బస్సులను ఏర్పాటు చేయాలి

◆ జనగామ నుంచి పాలకుర్తి వరకు ప్రతి 30 నిమిషాలకు ఒక బస్ సౌకర్యం కల్పించాలి ◆ బస్టాండ్ అవరణలో సిసి రోడ్లను నిర్మించాలి

**జనగామ నవభూమి ప్రతినిధి మే 04 :**జనగామ నుంచి పాలకుర్తి వయా తొర్రూరు వరకు,పాలకుర్తి నుంచి సూర్యాపేట వరకుపేద కుటుంబాలకు చెందిన ప్రజలు ప్రయాణికులకు నిత్యం సులువుగా ఆర్టీసీ బస్లో క్షేమంగా ప్రయాణించేవిధంగా సౌకర్యం కల్పించడానికి పాలకుర్తి ఎమ్మెల్యే అనుమాండ్ల.యశస్విని రెడ్డి, జనగామ, హన్మకొండ,వరంగల్,సూర్యాపేట కలెక్టర్లకు, ఆర్టీసీ డిపో ఆర్ఎం, మేనేజర్లకు పాలకుర్తిప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.(1)జనగామ వయా పాలకుర్తి టూ తొర్రూరు డిపో వరకుప్రయాణికుల కొరకు నిత్యం సెటిల్ బస్లను కొనసాగించాలి.(2)తొర్రూరు డిపో నుంచి మూడు బస్లలతో పాటు జనగామ డిపో నుంచి మూడు బస్లను మొత్తం ఆరు బస్లను ఏర్పాటు చేయాలి.(3)జనగామ నుంచి పాలకుర్తి బస్టాండ్ వరకుప్రతి రోజూ ప్రతి 30నిమిషాలకు ఒక బస్సు ప్రయాణికులకొరకు రవాణా సర్వీస్సు కొనసాగించాలి.(4)పాలకుర్తి బస్టాండ్ నుంచిదర్దేపల్లీ, మల్లంపల్లి, వావిలాల,రేగుల, ఔతాపురం,నాంచారి మదూర్,సన్నూర్ క్రాస్ రోడ్,కాట్రపల్లి గ్రామాల మీదుగా ప్రతి రోజు బస్ సర్వీస్సు పునరుద్ధరించాలి.(5)ప్రతి రోజూ నిత్యం పాలకుర్తి నుంచి తొర్రూరువరకు వెళ్లాలి అంటే బస్లు అసలే నడవటం లేదని అసలే లేవని ప్రయాణం చేయాలటే ప్రయాణికులు అనేక అవకతవకల గోసతో ఇబ్బందులు పడుతున్నారు.ప్రయివేట్ వాహనాలను ఆశ్రయిస్తే ప్రమాదాలతో నష్ట పోతున్నారు(6)పాలకుర్తి నుంచి వల్మిడి ముత్తారం, ఏడునూతలూ, రంగాపురం,కొడకండ్ల బస్టాండ్ వరకు వెళ్లాలంటే బస్లు సౌకర్యం లేదని, ప్రయివేట్ వాహనాలను ఆశ్రయించి అనేక ప్రమాదాలకుగురికావాల్సి వస్తున్నదని ఆవేదనతో తెలుపుతున్నారు.(7) పాలకుర్తినుంచి సూర్యాపేట డిపోవరకు నిత్యం సెటిల్ బస్సౌకర్యం కల్పించాలన్నారు పాలకుర్తి, విస్నూర్,చెన్నూర్,వెూ%శీ%డ్రాయి,తిర్మలగిరి,సూర్యాపేటవరకు




ప్రయాణికుల కోసం ప్రత్యేకబస్లను కొనసాగించే విధంగా ఏర్పాటు చేయగలరని, హన్మకొండ బస్ డిపో ఆర్ఎం, మేనేజర్లుకు ప్రయాణికులు ప్రత్యేక వినతిని విన్నవించుకు%శీ%టూన్నారు.(8)ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆధార్ కార్డులతో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుంది.అదే విధంగా ఆర్టీసీ డిపో ఆర్ఎం మేనేజర్లు ప్రత్యేక.చొరవతో బస్ల వసతి సౌకర్యం కల్పించి ఆదుకోగలరని ప్రయాణికులు ప్రాధేయపడుతున్నారు(9)కావున పేద ప్రజలు మహిళలు ప్రయాణికుల కోసం ప్రత్యేక వసతి సౌకర్యాలను కల్పించే విధంగా పాలకుర్తి నుంచి తొర్రూరు వరకు సెటిల్ బస్ల రవాణా కొనసాగించాలన్నారు. (10)పాలకుర్తి నుంచి కోడకండ్ల వరకు బస్ల రవాణారవాణాకొనసాగించాలని(11)పాలకుర్తి నుంచి వయా మో%శీ%డ్రాయి,తీర్మలగిరి మీదుగా సూర్యాపేట డిపో వరకు బస్ల రవాణా కొనసాగించాలన్నారు. పేద ప్రజల సౌకర్యార్థం మేరకే ప్రయాణికుల కష్టాలు,బాధలు,ఇబ్బందులు,తొలగిపోయే విధంగా ఆర్టీసీ హన్మకొండ డిపో ఆర్ఎం,మేనేజర్లు ప్రత్యేక చొరవ తీసుకొని బస్ల ప్రయాణ రవాణాను కొనసాగించే విధగా ప్రత్యేక చర్యలు తీసుకుంటారని పాలకుర్తి ప్రజలు ప్రయాణికులు కోరుకుంటున్నామన్నారు.

### పాలకుర్తి మండల కేంద్రంతో పాటుగ్రామాల్లో

# పుట్ట గొడుగుల్లా ఇటుక బట్టీలు

◆ అమ్యామ్యాలతో అమ్ముడుపోతన్న అధికారులు ◆ ప్రభుత్వ ఉత్తర్వులనుఉల్లంఘించిగ్రామపంచాయతీ,రెవెన్యూ

**పాలకుర్తి నవభూమి మే 04 :**జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్ర%శీ%తో పాటు గ్రామ గ్రామాన ఎక్కడ చూసిన అడుగేసి అడుగు తీస్తే పుట్ట గొడుగుల్లాగా ఇటుగా బట్టిలు వెలుగుతున్నాయి.ప్రభుత్వ రెవెన్యూ,మైనింగ్ గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆదేశాలమేరకుఅనుమతులు లేకుండా అక్రమంగా చెరువులోని నల్లామట్టినిఇటుక బట్టిలకు తరలిస్తు అక్కడనే డంపింగ్ చేస్తున్నవారిపై అధికారుల చర్య లేవని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.గ్రామాల్లోని రైతులు చెరువులోని నల్లమట్టిని వ్యవసాయ పంటలుబలంగా ఉండాలనే సేద్యంతో ఉపయోగించు కుంటున్నారు. ఇప్పుడు రైతులు ప్రజలకు అధికారులకు వ్యాపారులు మోసం చేస్తున్నారు. అక్రమంగా చెరువులోని నల్లబట్టినీ తరలించుకొని ఇటుక బట్టిల వద్దనే డంపింగ్ చేసుకుని వ్యాపారం చేసుకుంటున్న వారిపై అధికారులు ఎందుకు పట్టించుకోలేక పోతూన్నారని ప్రజలు కోరుతున్నారు.గ్రామాల్లో అడుగేసి ఆడుగుతీస్తే ఇటుక బట్టిలు పుట్టగొడుగుల్లగా వెలుస్తున్నాయి.అక్కడనే సమీపగ్రామాల్లోని చెరువుకుంటల నుంచి నల్ల





మట్టిని తరలిస్తూ డంపింగ్ చేసుకుంటు ఇటుక బట్టిలతో వ్యాపారులు కోట్లాది రూపాయలను దోసుకొం టున్నారు. కన్నుల ముందుగానే ప్రభుత్వ ఉత్తర్వులను తుంగలో తొక్కుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నల్లమట్టిని దొడ్డిధారిపై తరలిస్తున్న వారిపై అధికారులు పట్టించుకోకపోవడంపై అనేక అనుమానాలకు తావు నిస్తున్నదని ప్రజలు ప్రశ్నిస్తూన్నారు ఇప్పటికైనా గ్రామ కార్యదర్శులు,మండల రెవెన్యూ,మైనింగ్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని అనుమతులు ఉన్నాయా?లేవా?అని తెలుసుకొని అక్రమంగా చెరువులోని నల్ల మట్టిని తరలిస్తూ ఇటిక బట్టిలతో కోట్లాది రూపాయలను దోచుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణ

◆ పైలట్ ప్రాజెక్టు కింద రెండవ విడతలో ఘనపూర్ (స్టేషన్) మండలం ఎంపిక ◆ పక్కా ప్రణాళికతో రెవెన్యూ సదస్సులను చేపట్టాలి
◆ రైతులు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి ◆ రెవెన్యూ సదస్సులు12మందితో రెండు బృందాలకు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు


**జనగామ నవభూమి ప్రతినిధి మే 04 :**భూభారతి చట్టాన్ని పక్కాగా అమలు చేయాలనే ఉద్దేశంతో భూమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ఆదేశించిందని వీటిని అధికారులు పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్తో కలసి కలెక్టర్ నేటి నుంచి సోమవారం చేపట్టనున్న రెవెన్యూ సదస్సుల ఏర్పాట్లు, అధికారులు పాటించాల్సిన విధివిధానాలపై ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు ఆర్డీఓ తహసీల్దార్ లతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పైలట్ ప్రాజెక్టులో భాగంగా రెండవ విడతగా జిల్లాలోని ఘనపూర్(స్టేషన్) మండలం ఎంపికైందని అక్కడ రెవెన్యూ సదస్సుల నిర్వహణ పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల పరిష్కారానికి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులను నిర్వహించి వారికి ఉన్న భూసమస్యలపై రైతుల దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు.రైతుల భూసమస్యలను పరిష్కరించేందుకు ఈనెల 5 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించే ఈసదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈరెవెన్యూ సదస్సులను సజావుగా చేపట్టేందుకు రెండు బృందాలను ఏర్పాటు చేశామనిఅందులోభాగంగాఒక్కోబృందానికి 12మంది చొప్పున రెవెన్యూ అధికారులను నియమించామన్నారు. ఇందుకోసం ఇద్దరు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లను పర్యవేక్షణ అధికారులుగా బాధ్యతలను అప్పగించి నట్లు కలెక్టర్ వివరించారు.ఈనేపథ్యంలో సదస్సులో బ్యానర్ తాగునీరు తదితర కనీస మౌలిక వసతులు సమకూర్చాలని, అలాగే సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.సరిపడా భూ సమస్యల వివరాల దరఖాస్తు ఫారాలను అందు బాటులో ఉంచుకోవాలని, భూసమస్యల దరఖాస్తుల వివరాలు రిజిస్టర్లలో అత్యంత జాగ్రత్తగానమోదుచేయాలని ఎక్కడా కూడా ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని సూచించారు.సదస్సులు జరిగే ప్రతిరోజూ అధికారులు ఉదయం 9



గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అందుబాటులో ఉంటారన్నారు. ధ్రువీకరణ పత్రం (రిసిప్ట్) లను అందజేయాలని, భూ సమస్యల దరఖాస్తులలోని వివరాలను ఆన్లైన్లో కూడా నమోదు చేయాలని, రోజూ వారీగా నివేదిక సమర్పించాలని, ఎటువంటి సమస్య తలెత్తకుండా చూడాలని, ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.దరఖాస్తుదారులు ఏదైనా సమస్యపైన దరఖాస్తు ఇచ్చేటప్పుడు దానికి సంబందించిన ఆధారాలు కూడా సమర్పిస్తే అట్టిసమస్య త్వరగా పరిష్కారం అవుతున్న దన్నారు.జిల్లాలోని ఘనపూర్(స్టేషన్)మండ లంలో జరిగే రెవెన్యూసదస్సుల వివరాలిలా ఉన్నాయి.మే5 సోమవారం విశ్వనాథపూర్, గ్రామ పంచాయతీ కార్యాలయ పరిధిలో, అలాగే కొత్తపల్లి, గ్రామ పంచాయతీ కార్యాలయ పరిధిలో ఉంటుందన్నారు. మే6మంగళవారం తానేదార్ పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ పరిధిలో, అలాగే రాఘవాపూర్ గ్రామపంచాయతీకార్యాలయ పరిధిలో ఉన్నదన్నారు.మే7బుధవారం నమిలిగొండ గ్రామ పంచాయతీ కార్యాలయ పరిధిలోఅలాగేమీదికొండ,గ్రామపంచాయతీ కార్యాలయ పరిధిలో ఉన్నదన్నారు.మే8నగురువారం ఘనపూర్ (స్టేషన్), రైతు వేదిక పరిధిలో అలాగే ఛాగల్ రైతువేదిక పరిధిలోనిర్వహించబడునన్నారు.మే9న శుక్రవారంతాటికొండ, రైతు వేదిక పరిధిలోజ్ అలాగే పామ్నూర్, గ్రామ పంచాయతీ కార్యాలయ పరిధిలోఉంటుందన్నారు.మే12 సోమవారం సముద్రాల, గ్రామ పంచాయతీ కార్యాలయ పరిధిలో అలాగే శివునిపల్లి, జెడ్పీఎస్ఎస్ పరిధిలో నిర్వహించబడునన్నారు.మే13నమనలవర ఇప్పగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయ పరిధిలో ఈ రెవెన్యూసదస్సులను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వెల్ల డించారు.ఈయొక్క అవకాశాన్ని అయా ప్రా%శీ%తాలకు చెందిన రైతులు సద్వినియోగ పరచుకోగలరని కలెక్టర్ తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**పాలకుర్తి నవభూమి మే 04 :**జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో అపూర్వంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించగా,ముఖ్య అతిథులుగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్, మహాత్మ హెల్పింగ్ వ్యవస్థాపకులు గంట రవీందర్,పాలకుర్తి ఎంఇఓ పోతుగంటి నర్సయ్య పాల్గొన్నారు.పాలకుర్తి ఉన్నత పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత సమ్మేళనం నిర్వహించుకోవడం పట్ల పూర్వ విద్యార్థులు ఆనంద ఉత్సవాలతో సంబరాలు జరుపుకున్నారు.




ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు కిషనరావు హెడ్ మాస్టర్, మహేందర్ రెడ్డి, సంధ్యారాణి, దొంగారి సోమయ్య,, రాధలక్ష్మి, వేంకటేశ్వర రావు,రాజేంద్రప్రసాద్, సలేంద్ర సోమయ్య, పి మహేందర్ రెడ్డి,బలమల్లు, నరబోయిన యాకయ్య,పూర్వ విద్యార్థులు, రాపాక అనిల్, జిడి నరేందర్,గాదేపాక కిరణ్, సంగి నరేష్,గజెందర్, ముస్కు నిషంత్, దివ్య, సరిత,స్వప్న,కోమల,సుప్రియస్వప్న తదితరులు పాల్గొన్నారు.

## కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో... జిల్లాలో ఎస్ఎస్‌సి టాపర్లకు ఎన్టీఆర్ స్టేడియంలో ఘన సన్మానం



**మహబూబాబాద్ టౌన్, మే 4 నవభూమి ప్రతినిధి:** కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహబూబాబాద్ మండలానికి చెందిన జిల్లా పరిషత్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో చదివి 2025 మార్చిలో నిర్వహించిన ఎస్ఎస్‌సి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన 13 మంది విద్యార్థులను ఘనంగా సన్మానించారు. జిల్లాలోనే అత్యధిక మార్కులు సాధించిన గూడూరు మండలానికి చెందిన జడ్పీహెచ్ఎస్ తీగల వేణి విద్యార్థిని బాదావత్ పరమేశ్వరిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖ పరీక్షల అదనపు కమిషనర్ మందుల శ్రీరాములు మాట్లాడుతూ, మహబూబాబాద్ జిల్లా రాష్ట్ర స్థాయిలో ఎస్ఎస్‌సి పరీక్షల్లో మొదటి ర్యాంకు సాధించేందుకు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి సూచనల మేరకు జిల్లాలోని ప్రధానోపాధ్యాయులందరూ ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని, అన్ని పరీక్షలకు విద్యార్థులు హాజరయ్యేలా కృషి చేశారని పేర్కొన్నారు. మన జిల్లా మొదటి స్థానంలో నిలవడంలో సబ్జెక్టు ఉపాధ్యాయుల పాత్ర అపూర్వమని ప్రశంసించారు. ఈరోజు వాకర్స్ అసోసియేషన్ అందించిన ఈ సన్మానం విద్యార్థుల జీవితంలో కొత్త ప్రేరణగా నిలుస్తుందన్నారు. మైస శ్రీనివాస్ గారు వివిధ జిల్లాల్లోని గురుకుల పాఠశాలలకు స్టడీ మెటీరియల్ అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు మైస నాగయ్య, ముఖ్య సలహాదారులు మైస శ్రీనివాస్, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, మేడ వెంకటేశ్వర్లు, మధుసూదన్ రెడ్డి, తోడేటి వెంకన్న, సాగర్, నరేష్, బావ సింగ్, ప్రభాకర్, వేముల రవీందర్, రవీందర్, కిషన్, రామకృష్ణ, సంద వెంకన్న, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కూడా హాజరయ్యారు.

## గుమ్మడి కాయ దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్టు కాంగ్రెస్ నాయకుల తీరు



**మంగపేట మే 04(నవ భూమి):**మార్చి 28 నుండి నేటికీ 36 రోజులు కావస్తున్న గ్రామ సభలు జరుపడం లేదని, రమణక్కపేట గ్రామంలో ఉపాధి లేక ఎన్నో బీద కుటుంబాలు ఉపాధి కోసం ఎదురు చూస్తుంటే మేము మానవత దృక్పథంతో ప్రజలకు బాటగా నిలబడి మా గ్రామ పంచాయతీకి వచ్చినటువంటి ఇసుక క్వారీలకు గ్రామ సభ జరిపించండి అని మేము కలెక్టర్ ను మేము డిమాండ్ చేస్తుంటే కాంగ్రెస్ నాయకులకు ఎందుకు కడుపు నొప్పి కలుగుతుంది, కలెక్టర్ ఏమన్నా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తన లేక మన మంత్రి గారి బినామీన ప్రజలకు తెలియాల్సి ఉంది, మేము ప్రజల కోసం కలెక్టర్ ను విమర్శిస్తే, దానిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ వాళ్లు కూడా కలెక్టర్ ను నిలదీసి అడిగి మంత్రిగారి సొర్వతో గ్రామసభలు పెట్టించవలసింది పోయి, మా పైనే ప్రతి విమర్శలు చేస్తారా అదే మా గ్రామంలో ఉన్న ఇసుక క్వారీలకు సకాలంలో గ్రామ సభలు జరిగి ఉంటే గ్రామంలో నివసించే వారికి ఉపాధి కింద రోజుకి 1500/- రూపాయలనుండి 2500/- వరకు సంపాదన దొరికేది, కానీ ఇట్టి గ్రామసభలను కలెక్టర్ అడ్డుకోవడం ఏంటి అని మేము వివరణకోరితే మా పై కాంగ్రెస్ పార్టీ వాళ్ల ప్రతి విమర్శలు చేయించడం చూస్తుంట.

## కొలనుపల్లి పాఠశాలలో వెల్లివిరిసిన బాల్య స్నేహం

**రాయపర్తి మే4(నవభూమి ):-** రాయపర్తి మండలం కొలన్పల్లి పాఠశాలలో 20 సంవత్సరాలు కిందట వారంతా కలిసి ఒకే పాఠశాలలో చదువుకున్నారు. తరువాత వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. ఆదివారం తిరిగి అదే పాఠశాలలో కలుసుకొని నాటి మధుర జ్ఞాపకాలను నెమరేసుకొని పంచుకున్నారు. దీంతో కొలనుపల్లి జడ్పీఎస్ఎస్ పాఠశాల ఆవరణం ఆనంద పరవశంతో నిండింది. పాఠశాలలో 2004 - 2005 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు వారి ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా జరుపుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ కుటుంబ సభ్యుల బాగోగులు తెలుసుకున్నారు. చదువుతున్న రోజుల్లోని జ్ఞాపకాలను పంచుకొని ఉబ్బి తబ్బిపోయారు. కలిసి చదువుకున్న తరగతి గదులను,బ్లాక్ బోర్డులను చూసుకుంటూ ఒక్కింత భావోద్వేగానికి గురయ్యారు. క్రీడా మైదానంలో కలియ తిరుగుతు చిన్న పిల్లల గంతులు వేశారు. అందరూ కలిసి విందు భోజనాలు అరగించి గ్రూప్ ఫొటోలు దిగి నూతన జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు గణేష్, ప్రసాద్, శ్రీధర్, అయ్యగారు, శ్రీనివాస్, ఎల్ల రాజులకు పూల గుచ్చాలు, మెమొంటో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రతి సంవత్సరం 10వ తరగతిలో మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 516 రూపాయలు, షీల్డ్ ప్రోత్సాహంకంగా అందిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి కావలసిన వాటికి కూడా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లకావత్ విజయ్ నాయక్, ప్రకాష్, కుమార్, నగేష్, జనార్ధన్, ప్రవీణ్,ఆలాపన, శ్రీలత, కల్పన, చిన్న, శ్రీలత, స్వాతి , సునీత, మమత తదితరులు పాల్గొన్నారు.



# జొన్నల కొనుగోళ్లలో దళారుల దందా




**ఆదిలాబాద్-నవభూమి :** జిల్లా వ్యాప్తంగా పలు మార్కెట్ యార్డుల్లో ప్రభుత్వం జొన్నల కొనుగోళ్లను ప్రారంభించి, మద్దతు ధర క్వింటాలుకు రూ.3,371 చొప్పున సేకరిస్తున్నది. అక్రమాలకు అవకాశం లేకుండా కొనుగోళ్లు జరపాల్సిన అవసరం ఉందని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు. జిల్లా వ్యాప్తంగా దళారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. మద్దతు ధర రూ.3,371 ఉండగా రూ.2,500లకు తీసుకుంటున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా 1.12 లక్షల ఎకరాల్లో పంట సాగవగా.. ఎకరాకు 18 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చింది. ప్రభుత్వం ఎకరాకు 14 క్వింటాళ్ల వరకు పంట సేకరణ పరిమితి విధించగా.. మిగిలిన జొన్నలను రైతులు ప్రైవేటు వ్యాపారులు, దళారులకు తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. కౌలు రైతులు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో పంటను అమ్మే అవకాశం లేకపోవడం, పట్టాలు లేని భూములున్న రైతులు, క్రాప్ బుకింగ్ జరగని వారు దళారులకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకున్నది.దళారుల అక్రమ దందా షురూ..ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఎక్కువగా ఉండడంతో దళారులు అక్రమ దందాకు తెర లేపారు. ఇచ్చోడ మండలంలోని మాదాపూర్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 258 క్వింటాళ్లు, ఇంద్రవెల్లి మండలంలోని హీరాపూర్‌లో అక్రమంగా తరలిస్తున్న 45 క్వింటాళ్ల జొన్నలను అధికారులు పట్టుకున్నారు. దళారులు గ్రామాలు, మండల, జిల్లా కేంద్రాల్లో తక్కువ ధరకు పంటను కొనుగోలు చేస్తారు. సాగు చేయని రైతులను గుర్తించి వారి పట్టాలు తీసుకుని విక్రయించి క్వింటాలుకు రూ.800 వరకు లాభం పొందుతారు. జిల్లాలో ఇటీవల ముగిసిన పత్తి కొనుగోళ్లలో భారీ అక్రమాలు జరిగాయి.

## నేడు నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం

**నాగర్ కర్నూల్-నవభూమి :**నాగర్ కర్నూల్ లో నాగర్కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం ఉంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలియజేశారు.నేడు తేదీ 05/05/2025 ననాగర్ కర్నూల్ మంతటి %శ% రోడ్ (గగ్గలపల్లి) తేజ్ కన్వెన్షన్ హాల్‌ఉదయం 11 గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముఖ్య కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజవర్గం లోని మండల ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు,మండల పార్టీ కార్యవర్గ సభ్యులు,యూత్ కాంగ్రెస్,ఎన్ ఎస్ యు,ఎస్సీ,బీసీ,ఎస్టీ సెల్ అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు,అందరు కూడా ఈ యొక్క సమీక్ష సమావేశానికి హాజరు కావాలని తెలియజేశారు..

## పేదింటి మైనార్టీ ఆడబిడ్డలకు అండగా మాజీ జెడ్పీటిసి దశరథ్ నాయక్



**కల్వకుర్తి,నవభూమి ప్రతినిధి:**-కడ్తాల్ మండలంలోని మక్తమాదారం గ్రామానికి చెందిన పేదింటి మైనార్టీ ఆడబిడ్డ వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 21000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించింది.ఆదివారం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతుల మీదుగా ఎండి క్రైమ్ జెల్ బి దంపతుల కూతురు రిజ్వానా బేగంకు అందించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ,పేదింటి ఆడపిల్ల వివాహానికి మేనమామలా తానున్నాననే భరోసా కల్పించారు. మండలంలోని ఏపేదిట్లో వివాహం జరిగిన తన ట్రస్టు ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సులోచన సాయిలు మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి ఉప సర్పంచ్ గణేష్ నాయకులు సత్యనారాయణ గౌడ్ జాంగిర్ బిక్షపతి చందు చెన్నయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## మృతుడు కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహకారం




**కల్వకుర్తి,నవభూమి ప్రతినిధి:**--కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామంలోని బలగం చిన్న వెంకటయ్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.మృతుడు వివరాలను ఎల్లికట్ట గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకొని మృతుడి కుటుంబానికి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్,మట్ట నాగయ్య,యాకాల భీమయ్య,బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్,కర్నే జగన్నాథం,ప్రభు,పూడూరి లక్ష్మణ్,కర్నే ప్రశాంతు,యాకాల వెంకటయ్య,మాదే ,తిరుపత,బలగం మహేష్,బలగం శేఖర్,బలగం కేశవులు,మట్ట స్వామి,బ్యాగరి మల్లేష్,కర్ని రామచంద్రయ్య, కంఠం గాలయ్య,కంఠం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

### సిపిఎం రాష్ట్ర నేత మల్లేశ్

**మిర్యాలగూడ నవభూమి మే 4:-** కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో సార్వత్రిక సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల కారణంగా పేద ప్రజల జీవితాలు పతనమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పనిని చట్టబద్ధం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను, కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. వాటిని తిప్పికొట్టేందుకు కార్మికులు ఐక్య ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ అనుకూల కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తిప్పుకొట్టాలని పోరాడి సాధించుకున్న చట్టాలను హక్కులను కాపాడుకోవాలని కోరారు. దేశభక్తి సార్వత్రిక సమ్మెకు ఐఎన్టీయూసీ,ఏఐటియుసి, సిఐటియు, బిఆర్టియు, టియుసిఐ, ఐఎఫ్టియు, హెచ్ఎంఎస్, టిఎన్టియుసి, ఏ ఐయుటియుసి, కేంద్ర, రాష్ట్ర ఉద్యోగ సంఘాల అసోసియేషన్లు మద్దతు తెలుపుతున్నట్టు తెలిపారు. కార్మికులు సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డా. మల్లు గౌతమ్ రెడ్డి, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, సిఐటియు నాయకులు తెలుకుంట్ల పాపిరెడ్డి, కార్మిక సంఘం నాయకులు వేణు, శ్రీను, ప్రసాద్ ఉన్నారు.



# వైభవంగా దత్తాత్రేయ ఆలయ వార్షికోత్సవ వేడుకలు

◆ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు





**కాటారం,మే 4 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు స్వగ్రామ మైన ధన్వాడ లో వారి కుటుంభంచే నిర్మితమైన శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయ మూడవ వార్షికోత్సవ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.పురోహితులు శ్రీ రాంభట్ల కృష్ణమోహన్ శర్మ ఆధ్వర్యంలో 32 మంది వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో మహోత్తరమైన పూజలు,వేద మంత్రాలతో పూజలు ఘనంగా నిర్వహించారు.ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రభుత్వ అడ్డూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.శ్రీ దత్తాత్రేయ స్వామి దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అడ్డూరి లక్ష్మణ్ కుమార్ కు మెమెంటో ఇచ్చి శాలువాతో సన్మానం చేశారు.ఆలయ మూడవ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం ఉదయం దత్తాత్రేయుని దేవాలయంలో పుణ్యాహ వచనము,గణపతి పూజ 54 ప్రత్యేక కలశములు,ఏర్పాటు చేసి మూల విరాట్ దత్తాత్రేయ స్వామికి అభిషేకము, పంచామృత -భిషేకము,పుష్పార్చన,దత్త హెూమం నిర్వహించారు.ప్రత్యేక పూజా కార్యక్రమాలన్నీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేకంగా నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున వచ్చిన భక్తులు దత్తాత్రేయుని దైవ దర్శనం చేసుకొన్నారు.భక్తులకు మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు.దత్తాత్రేయ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని,అలాగే ప్రజలు ఎప్పుడూ సుఖసంతోషాలతో ఆయు రారోగ్యాలతో జీవించాలని,అలాగే సకాలంలో వర్షాలు కురిసి రైతులకు అధిక దిగుబడులు రావాలని కోరుకున్నారు,వివిధ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి శ్రీ దత్తాత్రేయస్వామి వారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### కల్వకుర్తి మండలంలో జరిగిన దొంగతనాల

# కేసులు ఛేదించిన కల్వకుర్తి పోలీసులు

◆ తుర్కలపల్లి,కల్వకుర్తి లో దొంగతనాలకు పాల్పడిన నేరస్తులను అరెస్ట్ చేసిన పోలీసులు
◆ ఎవరైనా దొంగతనాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు సిఐ నాగార్జున,ఎస్ఐ మాధవరెడ్డి









**కల్వకుర్తి,మే 4,నవభూమి :**న్యూస్ కల్వకుర్తిప్రతినిధి:-జిల్లా ఎస్పీ గైక్వాడ్ రఘునాథ్ ఆదేశాల మేరకు నాగర్కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని డిఎస్పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిఐ నాగార్జున మరియు ఎస్సై మాదవరెడ్డి కలిసి తేదీ 21/04/2025 నాడు తుర్కలపల్లి గ్రామం లో జరిగిన ఇంటి దొంగతనం కేసును చాక చాక్యం గా ఆధారాలు సేకరించి ముగ్గురు నేరస్తులను కల్వకుర్తి పోలీసులు పట్టుకున్నారు,నిందితులలో ఇద్దరిదీ రామ్ రెడ్డిపల్లి గ్రామం, ఊరుకొండమండలం,1)కొమ్రి యాదగిరి తండ్రి ఎల్లయ్య,2) గోవిందు శివ కుమార్ తండ్రి మల్లయ్య ,3) మరొకరు సంజాపూర్ పూర్ గ్రామం, కల్వకుర్తి మండలం, బెల్లె శ్రీరామ్ తండ్రి, సత్యం, దొంగతనం చేసిన ఈ నిందితులను సుమారుగా మధ్యాహ్నం మూడు గంటల సమయంలో కల్వకుర్తి పట్టణం లో పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ నాగార్జున తెలిపారు.ఇందులో ఎ 1,కోమిరే యాదగిరి పాత నేరస్తుడుగా గతంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ లలో నేరాలు చేసి అరెస్ట్ అయ్యి శిక్షలు అనుభవించినట్టుగా సీఐ నాగార్జున తెలిపారు,అయినా కూడా ఆగకుండా మళ్ళీ మళ్ళీ దొంగతనాలు చేస్తున్నట్టుగా గుర్తించారు, దొంగతనం కేసులో నేరస్తుల వద్దనుండి 2,40,000/- రూపాయలు రికవరి చేయడం జరిగిందని తెలిపారు,మరియు నేరస్తుల వద్దనుండి నేరం చేయడానికి ఉపయోగించిన స్విఫ్ట్ డిజర్ కారుని,నేరస్తులకు సంబంధించిన మూడు సెల్ ఫోన్లను స్వాదినం చేసుకున్నారు,అయితే నేరస్తులు ఇదొక్కటే కాకుండా పలు రకాల దొంగతనాలకు పాల్పడినట్టుగా తెలియ చేశారు,ఈ మధ్యకాలంలో కల్వకుర్తి లోని మార్గదర్శి కాలనీ లోని ఒక ఇంట్లో పదివేల రూపాయలు దొంగతనం చేసి అంతటితో ఆగకుండా, వీరు అదే పనిగాజనగామ జిల్లాలో ఒక మోటార్ సైకిల్ దొంగతనానికి పాలు పడడం జరిగిందని సీఐ నాగార్జున ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు,జనగామ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మోటార్ సైకిల్ దొంగతనానికి సంబందించిన స్ప్లెండర్ మోటార్ సైకిల్ స్వాదినం స్వాధీనం చేసుకొని,వారికి తెలియపరిచిఅందజేస్తాము అని సీఐ నాగార్జున తెలిపారు, ఎవ్వరైనా దొంగతనాలకు అక్రమ దందాలకు పాల్పడితే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదంటూ సిఐ నాగార్జున ఎస్సై మాధవరెడ్డి హెచ్చరించారు.

# ఆపరేషన్ కగార్ పూర్తిగా ప్రజాస్వామ్యానికి విరుద్ధం

◆ బిజెపి ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ పూర్తిగా ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని ఎమ్మెల్సీ నెల కంటే సత్యం అన్నారు




**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 04 :**పురపాలక కేంద్రంలోనీ ఏఐటీయూసీ బిల్డింగ్లో ఆదివారం సిపిఐ మండల పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్చలకి వస్తున్న మావోయిస్టులను ఆపరేషన్ బూటక ఎన్కౌంటర్లో నిర్వహిస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం విధానాలను వెంటనే విరమించుకోవాలని ఆయన అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఇప్పటికి పూర్తిగా నీటి సమస్య కోసం ఏర్పాటు చేసిన ఎస్ఎల్బీసీ టన్నెల్ నిర్మాణ పనులు మొత్తం నడకగా సాగు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా సాగునీటి కోసం రైతులు పడుతున్న ఆవేదన తొలగించే విధంగా చేపట్టిన బునాది గాని , ధర్మారెడ్డి పల్లి, పిలాయి పల్లికాలువ లు పూర్తిస్థాయి నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి తాగునీటి సమస్యలు తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రాంతం పూర్తిగా వ్యవసాయ ఆధారిత తో పాటు చేనేత రంగాల పై ఆధారపడిందని ఆయన అన్నారు. కాగా సంబంధిత శాఖ మంత్రి గత శుక్రవారం చేసిన పర్యటనలు ఇచ్చిన వాగ్దానాన్ని అంటే చేనేత కార్మికులకు రుణమాఫీ సమస్యలు వెంటనే తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తన ఇచ్చిన వాగ్దానం మేరకు చేపట్టిన రైతుబంధు పథకం సాక్షిగా కొనసాగుతుందని దీన్ని పూర్తిస్థాయిలో ప్రతి ఒక్క రైతుకు అందే విధంగా చేపట్టాలని ఆయన కోరారు, రైతులు చేనేత కార్మికులను సమస్యలను తొలగించే విధంగా ప్రభుత్వం ముందున్నారని ఆయన డిమాండ్ చేస్తారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ప్రజాస్వామ్య నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు బచ్చన గోలి గాలయ్య. సిపిఐ మండల కార్యదర్శి గోడల భూషణ్, పట్టణ కార్యదర్శి మిరియాల కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు సురకంటి సాయిరెడ్డి, వాళ్ళందాస్ సోమయ్య, వంగూరి నరసింహ, మండల సహాయ కార్యదర్శి ముసునూరి రాములు,0 రైతు సంఘం నాయకులు చింతకుంట్ల బుచ్చిరెడ్డి, మండల కౌన్సిల్ సభ్యులు గుర్రు బాలయ్య, నాయకుడు సంఘం గణేష్, సీనియర్ నాయకులు డాక్టర్ సీతా సత్యనారాయణ , తదితరులుపాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ జన్మదిన వేడుకలు

◆ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు, బిఎల్ఆర్ బ్రదర్స్, అధికారులు, జర్నలిస్టులు











**మిర్యాలగూడ నవభూమి, మే 4:-** మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ జన్మదినం వేడుకలు ఆదివారం కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు, అభిమానులు, బిఎల్ఆర్ బ్రదర్స్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుతూ ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే బిఎల్ఆర్ ను జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అభినందించారు. కేక్ కట్ చేశారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డి.స్కైల్యాబ్ నాయక్, పగడి రామలింగయ్య, సయ్యద్ మహబూబ్ అలీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎ.సలీం, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు ఎంఎ ఆరిఫ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, నాయకులు సిద్దునాయక్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బసవయ్య గౌడ్, నాయకులు కొమ్ము శ్రీనివాస్, ఉబ్బపల్లి కాశయ్య, నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంఇఓలు బాలాజీ నాయక్, బాలునాయక్, లక్ష్మణ్, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, మిర్యాలగూడ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ ఎండి అస్లాం, జర్నలిస్టులు రంగ శ్రీనివాస్, మందా సైదులు, రాంప్రసాద్, నాగరాజు, బొంగరాల మట్టయ్య, జంగా లక్ష్మణ్ యాదవ్, మేడ సురేందర్రెడ్డి, గుడిపాటి నవీన్, ఉద్యోగ సంఘాల నాయకులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే బిఎల్ఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్ యూసుఫ్, అధికారులు, సిబ్బంది



**మిర్యాలగూడ నవభూమి మే 4:-**మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ జన్మదినం సందర్భంగా ఆదివారం మున్సిపల్ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. పూలమాల్, శాలువాతో కమిషనర్ ఎండీ.యూసుఫ్, డిఇ వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ జీ.జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్లు ఎండి.జాఫర్, కిరణ్, పర్యావరణ ఇంజనీర్ శ్వేత తదితర అధికారులు, సిబ్బంది సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మంత్రులకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ అమిత్ తదితరులు



**మిర్యాలగూడ నవభూమి మే 4:-** మిర్యాలగూడ పట్టణంలోని ఎస్పీ కన్వెన్షన్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల పని తీరు సమీక్ష సమావేశానికి ఆదివారం మధ్యాహ్నం మిర్యాలగూడ చేరుకున్న రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు హెలికాప్టర్ లో రాగా నార్కట్ పల్లి- అద్దంకి బై పాస్ రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన హేలీ ప్యాడ్ వద్ద ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, డిఎస్పీ కె.రాజశేఖరరాజు వేర్వేరుగా బోకేలు అందజేసి స్వాగతం పలికారు. మంత్రుల వెంట భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లున్నారు.

## వృద్ధ వికలాంగుడికి లిఫ్టిచ్చి చేతి ఉంగరాన్ని లాక్కెళ్లిన దుండగుడు

**మిర్యాలగూడ నవభూమి మే 4:-** వృద్ధుడైన వికలాంగుడికి లిఫ్టిచ్చి ఉంగరం లాక్కెళ్లిన ఉదంతం మిర్యాలగూడలో జరిగింది. నిడమనూరు మండల కేంద్రానికి చెందిన రాపోలు నర్సింహ అనే వృద్ధ వికలాంగుడు పని నిమిత్తం మిర్యాలగూడకు వచ్చి తిరిగి బస్సు స్టాండ్ కు మధ్యాహ్నం వెళ్తుండగా రైతు బజార్ వద్ద ఒకరు బైక్ మీద వచ్చి బస్ స్టాండ్ వద్ద వదులుతానని చెప్పి ఎక్కించుకున్నాడని, బస్టాండ్ ఔట్ గేట్ వద్ద ఆపి నా చేతి ఉంగరాన్ని లాక్కుని పారి పోయాడని టూ టౌన్ పోలీసులకు నరసింహ ఫిర్యాదు ఆదివారం చేశారు. లైట్ గ్రీన్ రాయి ఉన్న అర తులం బంగారు ఉంగరం లాక్కెళ్లాడని, చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## మహబూబాబాద్‌లో ప్రశాంతంగా ముగిసిన నీట్ పరీక్షలు

**మహబూబాబాద్ టౌన్ మే 04, నవభూమి ప్రతినిధి:** జిల్లాలో ఆదివారం నిర్వహించిన నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్) పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. మెడికల్, డెంటల్ కోర్సుల్లో ప్రవేశానికి గేట్‌వేగా నిలిచే ఈ జాతీయస్థాయి పరీక్షకు జిల్లా కేంద్రంగా ఏర్పాట్లు జాగ్రత్తగా చేపట్టినట్టు అధికారులు తెలిపారు.మొత్తం 513 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, అందులో 494 మంది పరీక్షలకు హాజరయ్యారు. అయితే 19 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం నుంచే విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు.పరీక్ష కేంద్రాలలో అధికారులు తగిన ఏర్పాట్లు, సీసీ కెమెరా పర్యవేక్షణ, హాల్ టికెట్, గుర్తింపు పత్రాల పరిశీలన వంటి నిబంధనలను కచ్చితంగా అమలు చేశారు. పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేపట్టి పరీక్షల నిర్వాహణ ప్రశాంతంగా జరగేందుకు సహకరించారు.విద్యార్థులు హాజరైన కేంద్రాల్లో నీటి సౌకర్యం, శౌచాలయాలు, వైద్య సహాయం, వసతులను అధికారులు కల్పించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయని, ప్రతిదీ సజావుగా సాగిందని నిర్వాహకులు తెలిపారు.నీట్ పరీక్ష ద్వారా ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ కోర్సుల్లో ప్రవేశాల కోసం పోటీ పడే విద్యార్థులకు ఈ పరీక్ష కీలకమైనదిగా భావిస్తారు. జిల్లాలో ఈ పరీక్షలపై విద్యార్థులు, తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

**ఏదులాపురం-నవభూమి :**నేటి(ఆదివారం) నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం అధికారులకు గూగుల్ మీట్ ద్వారా దిశానిర్దేశం చేశారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని, పరీక్షలో పొరపాట్లు దొర్లకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ఏడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బాలురు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల బాలికలు, ప్రభుత్వ బాలికల పాఠశాల భూక్తాపూర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆర్ట్స్, కామర్స్, బంగారి గూడ, తెలంగాణ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులు ఐడీ కార్డు, అడ్మిట్ కార్డ్(హాల్ టికెట్), 2 ఫొటోలు తీసుకురావాలన్నారు. జిల్లాలో 1,659 మంది పరీక్షకు హాజరు కానున్నారని, అభ్యర్థులకు పెన్నులు ఇస్తామని, కేంద్రాలకు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు అనుమతిస్తామన్నారు.

నవభూమి
www.navabhoomi.in
9 | హైదరాబాద్
సోమవారం
5,మే 2025

## మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు



**ఎదులాపురం-నవభూమి** ఇక మీదట మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు న మోదు చేస్తామని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. 18 ఏండ్ల లోపు పిల్లలు వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం కాకుండా ఉండడానికి, మొట్ట మొదటిసారిగా మైనర్ డ్రైవింగ్ చేసిన తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఒకవేళ మైనర్ తెలియక ప్రమాదాలకు కారణమైతే ఇన్సూరెన్స్ రాకుండా పోతుందనే విషయాన్ని తెలియజేశారు. %మధ్య తరగతి కుటుంబ సభ్యులు 18 ఏండ్లు పైబడిన పిల్లలకు డ్రైవింగ్ లైసె న్సు తీసుకోవాలని తెలిపారు. వారం రోజులపాటు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 295 మంది మైనర్లు వాహనాలతో పట్టుబడ్డార ని, 295 వాహనాలను సీజ్ చేశామని పేర్కొన్నారు. ప్రస్తుతం వారి తల్లిదండ్రులకు వాహనాలు ఇస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను రాత్రిపూట రోడ్లపై అనవసరంగా తిరగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్‌రెడ్డి, పట్టణ సీఐలు కరుణాకర్, ప్రణయ్‌కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు వెంకటి, మురళి, శ్రీపాల్ పాల్గొన్నారు. విధులను క్రమశిక్షణతో నిర్వహించాలిసిబ్బంది విధులు నిర్వర్తించే క్రమంలో క్రమశిక్షణతో ఉండాలని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ప్రతి శనివారం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో సిబ్బంది ప్రతి ఒకరికి పరేడ్ నిర్వహిస్తామని, పరేడ్ వల్ల సిబ్బంది ఒకరి మధ్య ఒకరికి సత్సంబంధా లు మెరుగుపడతాయన్నారు. అదేవిధంగా సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ వ్యాయామం చేస్తూ ఉండాలని సూచించారు. పరేడ్‌లో మొదటగా రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ టి మురళి ఎస్పీకి గౌరవ వందనాన్ని సమర్పించి ఏడు ప్లాటూన్‌లతో కూడిన పరేడ్‌లతో విడతలవారీగా ప్రత్యేక గౌరవ వందన సమర్పించారు.

# ఉమ్మడి జిల్లా సస్యశ్యామలమే లక్ష్యం

**◆ నీటిపారుదల శాఖలో లస్కర్ల కొరత ప్రతి సిఇ పరిధిలో 150 మంది నియామకం మంత్రి ఉత్తమ్ ◆ జిల్లాకు ఆర్ అండ్ బి పనులకు రూ.1, 700కోట్లు, ప్రతి నియోజకవర్గానికి రూ.150కోట్లు మంత్రి కోమటిరెడ్డి**




**మిర్యాలగూడ మే 4నవభూమి:**-ఉమ్మడి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు అన్ని నియోజకవర్గాలలో ఇరిగేషన్ పనులను వేగవంతం చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు .ఆదివారం నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణంలోని ఎస్పీ కన్వెన్షన్ లో ఉమ్మడి నల్గొండ జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులు, పౌరసరఫరాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం లక్ష ఇరవై ఒక్క వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టు కు సాగునీరు అందించిందని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కంకణం కట్టుకున్నామని, ఇందులో భాగంగా ఈ సంవత్సరం బడ్జెట్లో 23,000 కోట్ల రూపాయలను ఇరిగేషన్ కు కేటాయించడం జరిగిందని తెలిపారు. దీంతో పాటు 1100 మంది ఇంజనీర్లను కేటాయించి నీటిపారుదల శాఖ బలపడేలా ముందుకెళు న్నామని చెప్పారు. పూడిక కారణంగా నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోయిన అన్ని ప్రాజెక్టులలో పూడికతీత పనులు చేపడుతున్నామని, ప్రత్యేకించి నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూడికతీత పనులు కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఎస్ఎల్బిసి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు జాతీయ స్థాయిలో చర్చించి ఒక ఎక్స్పర్ట్ కమిటీని వేసి ఆ కమిటీ సూచనల మేరకు పనులను ముందుకు తీసుకెళ్తామని, త్వరలోనే ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వం డిండి ప్రాజెక్టును చాలా కాలం నిర్లక్ష్యానికి గురి చేసిందని, అలాంటిది తాము అధికారంలోకి రాగానే 1,800 కోట్ల రూపాయలు కేటాయించి టెండర్లు పిలిచి పనులు మెదలు పెట్టామన్నారు. అలాగే గంధమళ్ళ, ఉదయ సముద్రం ప్రాజెక్టులకు అవసరమైన నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు అన్ని నియోజకవర్గాలలో చేపట్టిన ప్రాజెక్టులన్నింటిని ముందుకు తీసుకు వెళ్ళేందుకు పనులు వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వం కాళేశ్వరంపై ఎక్కువ దృష్టిలో కేంద్రీకరించి కట్టినప్పటికీ అది కూలిపోయిందని, కాళేశ్వరం పై పెట్టిన ఖర్చు అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు సరిపోయేదన్నారు. సీతారామ ప్రాజెక్టుకు 67 టీఎంసీల గోదావరి జలాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ ఎండాకాలంలో రాష్ట్రవ్యాప్తంగా మైనర్ ఇరిగేషన్ చెరువులు అన్నిటికీ మరమ్మతులు చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఇరిగేషన్ శాఖలో లస్కర్ల కొరత తీర్చేందుకుగాను ప్రతి సీఈ కింద 50 నుండి 100 మంది లస్కర్లను అవుట్సోర్సింగ్ పద్ధతిపై నియమించుకునేందుకు జిల్లా కలెక్టర్లకు అధికారాలు ఇవ్వడం జరిగిందని, మొత్తం 1,800 పోస్టులను 33 జిల్లాలకు కేటాయించామని తెలిపారు. నల్గొండ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఆర్ అండ్ ఆర్ భూ సేకరణను త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ ఆర్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని మంత్రి ఆదేశించారు.పౌరసరఫరాలపై సమీక్షిస్తూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యధిక ధాన్యం పండించిన రాష్ట్రంగా , నిలిచిందని గత సీజన్లో 66 లక్షల 70,000 ఎకరాలలో 153.5 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించగా, ఈ రబీ సీజన్లో 55 లక్షల ఎకరాలలో 127 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి మొత్తం 280 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి దేశంలోనే అధిక ధాన్యం పండించిన రాష్ట్రంగా మిగిలిపోయిందని అన్నారు. దీంతో పాటు సన్న రకానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, యాసంగి ధాన్యం కొనుగోలుకు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకొని జిల్లా యంత్రాంగాలను అప్రమత్తం చేశామన్నారు. సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక మార్పు అని, 80 నుండి 84 శాతం జనాభాకు ఉచితంగా ప్రతి మనిషికి ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఇస్తున్నామన్నారు. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం అక్రమ వ్యాపారానికి ఉపయోగపడేదని, జనాలు తినడానికి ఉపయోగపడలేదని దీనిపై సన్న బియ్యం పై 13 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని తెలిపారు.రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి, బ్రాహ్మణ వెల్యంలో వంటి కాలువలను సైతం పూర్తి చేయలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టులకు అవసరమైన నిధులు కేటాయించి చేపట్టడం జరిగిందని, బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు వల్ల చుట్టుపక్కల భూగర్భ జలాలు పెరిగాయని తెలిపారు. తనకు అత్యంత బాగా నచ్చిన పథకాలలో సన్న బియ్యం పథకం ఒకటని, ఇది పూర్తిగా పేదవాడి పథకం అని, పేదవాడు అన్నం తిని చల్లగా ఉన్నప్పుడే పేద ప్రజల సంక్షేమాన్ని చూసిన ప్రభుత్వంగా ప్రభుత్వం పేరు గడిస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం కాళేశ్వరం పైన రెండు లక్షల కోట్లు ఖర్చు చేసిందని, ఇతర ప్రాజెక్టులను పట్టించుకోలేదన్నారు.ఆర్ అండ్ బి శాఖ ద్వారా ఉమ్మడి నల్గొండ జిల్లాకు అత్యధికంగా 1,700 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రోడ్లపై 150 కోట్లు ఖర్చు పెట్టేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందని, అలాగే మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి జూలైలో రహదారుల నిర్మించేలా నిర్ణయం తీసుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చౌకధర దుకాణాల పోస్టులన్నింటిని వెంటనే భర్తీ చేయాలని, 15 రోజుల పాటు సన్నబియ్యం అమ్మేలా చర్యలు చేపట్టాలని పౌరసరఫరాల శాఖ మంత్రికి ఆయన సూచించారు.రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎండాకాలంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాజెక్టుల కింద నిర్వహణ కోసం నిధులు కేటాయించాలని, ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, శివన్నగూడెం కింద కిస్టాపురం వరకు కాలువలను పొడగించినట్లయితే ఆ చుట్టుపక్కల ప్రాంతానికి సాగునీరు అందుతుందని, ఎస్ఎల్బీసీ లైనింగ్ కు 442 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని, అయితే రానున్న కాలంలో ఎస్ఎల్బీసీ సొరంగం పనులు పూర్తయితే, ఉదయ సముద్రం కింద ఆయకట్టు పెరగడం వల్ల మొత్తం సుమారు మూడు లక్షలకు పైగా ఆయకట్టు పెరగనున్న దృష్ట్యా కాలువ లైనింగ్ తో పాటు, కాలువలను వెడల్పు చేయాలని, తర్వాత లైనింగ్ పూర్తి చేయాలని సూచించారు. ఆంధ్ర నుండి వస్తున్న ధాన్యాన్ని నియంత్రించాలని, ముఖ్యంగా ఖమ్మం నుండి ధాన్యం ఎక్కువగా వస్తున్నదని, అక్కడి నుండి ధాన్యం రాకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, లేనట్లయితే అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బంది పడే ఆస్కారం ఉందని అన్నారు.భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గంధ మల్ల ప్రాజెక్టు కింద భూసేకరణ పెండింగ్లో ఉందని, భూములు కోల్పోయిన రైతుల కు ధర విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పిల్లయిపల్లి ,ధర్మారెడ్డి కాల్వల పనులను వేగవంతం చేయాలని కోరారు. లస్కర్ల కొరతను తీర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పిల్లాయిపల్లి, బున్యాదిగాని కాలువ తదితర కాలువల కింద నిర్వహణకు నిధులు కేటాయించాలని కోరారు. శాలిగౌరారం ప్రాజెక్టు షట్టర్లు పనిచేయడం లేదని, గుర్రపుడెక్క ఎక్కువగా ఉందని వెంటనే నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు .ఈ విషయంపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ కాలువల కింద భూ సేకరణ పనులు వేగవంతం చేసేందుకు 500 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు .మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న 4 లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరుతూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు కింద కిస్టాపురం వరకు కాల్వను పొడగించాలని, మునుగోడు నియోజకవర్గంలో 148 గొలుసు కట్టు చెరువులు నిర్వహణ లేకపోవడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయాయని, వీటికి మరమ్మతులకు బడ్జెట్ కేటాయించాలని, మునుగోడు ప్రపంచంలోనే అత్యధిక ఫ్లోరైడ్ పీడిత ప్రాంతమని ,అందువల్ల ఇరిగేషన్ విషయంలో ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో చింతపల్లి, కిష్టం పల్లి కింద భూసేకరణను కొనసాగుతున్నదని, నక్కలగండి రిజర్వాయర్ సెంటర్లు పూర్తి చేయాలని, పెళ్లి పాకాల రిజర్వాయర్ నిధులు ఆర్థిక శాఖలో పెండింగ్లో ఉన్నాయని, వాటిని మంజూరు చేయించాలని, ఫోగిళ్ల, కొంకలపల్లి, అంబా భవాని, ఏకెబిఆర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి అటవీ సమస్యలు ఉన్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించి పనులు పూర్తిచేసేలా చూడాలని కోరారు. అదేవిధంగా పౌరసరఫరాల శాఖపై జరిగిన చర్చ సందర్భంగా దేవరకొండ పరిధిలోని రైస్ మిల్లర్లకు ఇదివరకే నిర్దేశించిన ధాన్యం కేటాయింపు లక్ష్యం పూర్తయినందున ధాన్యం కేటాయింపును పెంచి ప్రస్తుత రబీలో వస్తున్న ధాన్యాన్ని మిల్లర్లు తీసుకునే విధంగా ఆదేశించాలని కోరారు .భువనగిరి ఎమ్మెల్యే కుంభంపాటి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల ధాన్యం కొనుగోలులో తన నియోజకవర్గంలో ఎక్కడ తాలూ, తరుగు పేరుతో ధాన్యాన్ని తీయడం లేదని, ధాన్యం కొనుగోలు చేసిన రెండు రోజుల్లోనే రైతులకు నిధులు ఇస్తున్నామని తెలిపారు. ఇరిగేషన్ కి సంబంధించి బునియాది గాని కాలువ, పిల్లాయిపల్లి కాలువలకు 500 కోట్లు ఇవ్వడం సంతోషమని, అయితే కాల్వపనులను త్వరగా మొదలుపెట్టి పూర్తిచేయాలని , కాలువలకు సంబంధించి భూసేకరణ త్వరితగతిని పూర్తిచేయాలని, బస్వాపురం ప్రాజెక్టు భూసేకరణకు పెండింగ్లో ఉన్న నిధులు వెంటనే మంజూరు చేయాలని, అలాగే ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్లో ఉన్న ఆపరేషన్ ఓటీలను క్లియర్ చేయాలని కోరారు.నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్టేజ్ టు కు సంబంధించిన అనుమతులు వెంటనే ఇప్పించాలని, నిడమనూరు చెరువును నింపుకునేందుకు అనుమతి ఇవ్వాలని, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కింది ఎత్తిపోతలను గురించి ఆలోచించాలని , జంగిల్ క్లియరెన్స్ కు సంబంధించి పెండింగ్లో ఉన్న రూ1.20కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలు అత్యధిక ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలని, డిండి ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తే ఈ రెండు నియోజకవర్గాలు సస్యశ్యామలమవుతాయని, శివన్నగూడెం రిజర్వాయర్ నుండి నారాయణపూర్ వరకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని, ఉదయసముద్రం కింద కృష్ణంపల్లి వరకు కాలువను పొడిగించాలని, మునుగోడు నియోజకవర్గానికి ఇటీవల కాలంలో ఫార్మ కంపెనీలు వస్తున్నాయని దీనివల్ల భూ సారం కోల్పోతుందని, అందువల్ల వీటిని నిలువరించాలని, ధాన్యం సేకరణలో భాగంగా అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా లారీలు ఎక్కువగా ఏర్పాటు చేయాలని, తాలూ,తరుగు వంటివి తీయకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు .మరో ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ మాట్లాడుతూ దున్నపోతుల గండి భూసేకరణను పూర్తి చేయాలని కోరారు.రాష్ట్ర పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రెటరీ డిఎస్ చౌహాన్ పౌరసరఫరాల శాఖపై జరిగిన సమీక్ష సందర్భంగా ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.రాష్ట్ర ఆర్ అండ్ ఆర్, సమాచార పౌరసంబంధాల శాఖ ఇన్చార్జి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ఆర్ అండ్ ఆర్ కు సంబంధించిన సమస్యలపై సమాధానాలు ఇచ్చారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల సమీక్ష సందర్భంగా పెండింగ్లో ఉన్న భూసేకరణ, ఇతర సమస్యలకు సంబంధించి వివరణలు ఇచ్చారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి వందన సమర్పణ చేయగా, రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జ, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ లు శ్రీనివాసరావు, అహ్మద్ హుస్సేన్, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లు తేజస్ నందలాల్ పవర్, హనుమంతరావు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్, నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులు, ఆర్డీఓలు హాజరయ్యారు.



## వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**◆జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్**



**జనగామ నవభూమి ప్రతినిధి మే 04** :ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం వేసవి శిక్షణ తరగతు లను నిర్వ హిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,కేజిబివి జనగామలో రెసిడెన్షియల్ మోడ్లో సమ్మర్ క్యాంపు నేడు సోమవారం ప్రారంభమవుతుందన్నారు. ఈనెల5నుండి20వరకు 15 రోజుల పాటు ఈక్యాంపు ఉంటుందన్నారు. కేజీబీవీ చౌడారంలోమే 5వతేదీనప్రారం భమవుతున్న నివాస వేసవికాల శిబిరం బాలికల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని,6వ తరగతి నుండి 11వ తరగతి వరకు చదువుతున్న బాలికలు ఈశిబిరంలో పాల్గొనడానికి అర్హులని తెలిపారు. 15 రోజుల పాటు జరిగే ఈశిబిరం వల్ల ఆనందాన్ని కలిగించడమే కాకుండా,నృత్యం, సంగీతం, క్రీడలు, యోగా, స్పీడ్ మ్యాథ్స్, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి కార్యా చరణల్లో పాల్గొనేందుకు చక్కటి అవకాశా మన్నారు. నిపుణులైన సిబ్బందితో సంరక్షకుల పర్యవేక్షణలో, స్నేహపూర్వక వాతావరణంలో క్యాంపు నిర్వహణ ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న రంగాలలో ఎదగాలని కోరుకునే బాలికలు, ప్రభుత్వం ద్వారా ద్వారా అందించబడుతున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్యాంపు కోఆర్డినేటర్లు రాణి రజిత కెజిబీవి ,ప్రత్యేక అధికారిణులను నియమించామని, క్యాంప్లో ఎస్వోలు పిఈటీలు,సీఆర్టిలు,పీజీసీఆర్టీలు, నైట్ వాచ్ వుమన్ లు నైట్ డ్యూటీ లో కూడా వుంటారన్నారు 8నుంచి యంగ్ ఇండియా వేసవి శిబిరాలు తెలిపారు. విద్యార్థుల అంతర్గత సామర్థ్యాలను, సృజనాత్మకత నైపుణ్యాలను గుర్తించి వాటికి పదును పెట్టడమే లక్ష్యంగా తొలిసారిగా రాష్ట్ర విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలల్లో యంగ్ ఇండియావేసవి శిక్షణశిబిరాలను నిర్వహించ తలపెట్టిందని, అందుకను గుణంగా ఈనెల 8 నుంచి జిల్లాలో 72 ఉన్నత, 9ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఈకార్యక్రమంనిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధంచేశారని కలెక్టర్ తెలిపారు .విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేలా వివిధ అంశాల్లో శిక్షణ నివ్వను న్నారన్నారు. రోజు 3 గంటలు15 రోజుల శిక్షణ తెలిపారు. 6నుంచి17 ఏళ్ల లోపు ఉన్న బాలబాలికలకు ఈనెల 8 నుండి 25 తేదీ వరకు15 రోజులపాటు ఉదయం8 నుంచి 11గంటల వరకుశిక్షణఅందించను న్నారనితెలిపారు. ఎంపిక చేయబడిన పాఠశాల ఆవాస ప్రాంతంలోని అందరు పిల్లలు, ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈశిబిరాల్లో చేరితర్ఫీదుపొంద వచ్చున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీనియర్ ఉపాధ్యాయుడు ప్రతి రోజు ఈశిబిరాలను దగ్గరుండి పర్యవేక్షిస్తారన్నారు వివిధ అంశాలపై శిక్షణ తెలిపారు. పిల్లల ఆసక్తి కను గుణంగా కుట్లు, అల్లికలు,ఇండో ర్ గేమ్స్ బొమ్మలు తయారు చేయడం,చిత్ర లేఖనం, డ్యాన్స్, సంగీతం,డ్రమ్స్ వాయించడం పాటలుపాడడం, ఏకపాత్రాభి నయం, మిమిక్రీ, స్కిట్స్,మైమ్, యాంకరింగ్ , స్పోకెన్ ఇంగ్లీష్, గణితం,మౌలిక కంప్యూటర్ పరిజ్ఞానం,కథలు చెప్పడం,రాయడం, చేతిరాత అభివృ ద్ధి పరుచుకోవడం,వ్యక్తిత్వ వికాసం, సైన్స్ ఎగ్జిబిట్స్ తయారు చేయడం,సామాజిక సేవ,తెలంగాణ సాంప్రదాయ కళల పై శిక్షణ ఇవ్వనున్నారన్నారు గ్రామాల్లో స్థానికంగా ఉన్న వనరుల దృష్ట్యా ఆయా అంశాలను ఎంపిక చేస్తారన్నారు శిక్షకుల నియామకంప్రతి25మంది విద్యా ర్థులకు ఒకఇన్స్ట్రక్టర్ను నియమిం ఎచామని ,ప్రతి రోజూ విద్యార్థులకు అల్పాహారం, ఆరోగ్యకరమైనస్నాక్స్, విద్యార్థులకు అవసరమయ్యే అభ్యసన సామగ్రి అందుబాటులో ఉంటుం దన్నారు విద్యార్థుల నమోదు పెంచి వేసవి శిబిరాలను విజయ వంతంచేయాలన్నా రు. జిల్లాల్లో81పాఠశాలలను వేసవి శిక్షణ శిబిరాల ఏర్పాటుకు ఎంపిక చేశామని. విద్యార్థుల హాజరును ప్రధానోపాధ్యాయులు నిత్యం ఉదయం 8.30 లోగా ఆన్లైన్ స్ప్రెడ్ షీట్స్లోనమోదు చేయాలన్నారు రోజు వారి కృత్యాలను వాట్స్యాప్గ్రూప్లోపోస్టుచేయాలని. శిబిరాలకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా మండలవిద్యాశాఖఅధి కారులు,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకో వాలన్నారు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం యంగ్ ఇండియా ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తోందని.. అర్హులైన బాల బాలికలు ఈశిబిరాలకు హాజరయ్యి సద్వినియోగం చేసుకోవాల న్నారు యంగ్ ఇండియా వేసవి శిబిరాల ప్రధాన లక్ష్యాలువిద్యార్థులో జీవన నైపుణ్యాల పెంపుదల, సొంతంగా ఆలోచించడం, బృంద పనులను అలవాటు చేయడం, అంతర్గత నైపుణ్యా లను వెలికి తీయడం, స్వేచ్ఛ అభ్యసన ప్రక్రి యల్లో పాల్గొనడం, ఆరోగ్యకర జీవనం సాగించడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిం చడం,ప్రకృతిని ఆస్వాదించడం, ఉత్పాదక తపై అవగాహన పెంచడమే లక్ష్యమన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**




**పాలకుర్తి నవభూమి మే 04** :జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని బృందావనం గార్డెన్ లో ఎఫ్ఎస్సీఎస్ మాజీ చైర్మన్ అడ్డూరి మాధవరావు బావమరిది,సిరిగనేని సోమేశ్వరరావు సునీత దంపతుల ద్వితీయ పుత్రుడు నవనీత్ రావు పూజ వివాహానికి మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ జిల్లా జెడ్పి ఫ్లోర్ లీడర్,మాజీ జెడ్పిటీసి పుస్కురి శ్రీనివాసరావు,మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జిల్లా యువజన నాయకులు మహేందర్ నాయక్, వెంకట్ నాయక్,సురేష్ నాయక్,మండల,గ్రామ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం

**పాలకుర్తి నవభూమి మే 04** : జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని భఫరత్ గార్డెన్ లో ఆర్యవైశ్య మండల శాఖ నూతన కమిటీ ప్రమాణస్వీకారోత్స వానికి,జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ముఖ్య అతిథిగా,కార్యక్రమం చీదర జగదీష్ అధ్యక్షతన ఆర్యవైశ్య మండల శాఖ నూతన కమీటీతో ఆదివారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులు రాజకీయాలలో ఎదిగినప్పుడే సమాజానికి మేలు జరుగుతుందన్నారు. ఆర్యవైశ్యులు సేవా కార్యక్రమంలో ముందుంటారని,నూతన కమిటీ చురుగ్గా పనిచేస్తూ ప్రగతికి బాటలు వెయ్యాలన్నారు. ఆర్యవైశ్యుల ఐక్యతతోనే ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధించామని అన్నారు. పేద ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ రుణాల కోసం తనవంతు తోడ్పాటు అందిస్తానన్నారు. అనంతరం విశిష్ట అతిథిగా విచ్చేసిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మాశెట్టి ఉపేందర్ మాట్లాడుతూ..ఆర్యవైశ్యులు అందరూ ఐక్యంగా ఉండాలన్నారు. సమాజ అభ్యున్నతికి, పేదల సంక్షేమానికి అందరూ కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా చారగొండ్ల ప్రసాద్,ప్రధాన కార్యదర్శి గా తమ్మి రాంబాబు, కోశాధికారి గా వనమాల శ్రీనివాస్,అదనపు కార్యదర్శిగా పబ్బ సంతోష్,మండల ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలిగా బోనగిరి రమాదేవి, ప్రధాన కార్యదర్శిగా బుగ్గారపు దివ్య జ్యోతి, కోశాధికారిగా నాగమళ్ళ వనిత,యువజన ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా చార గొండ్ల శివ,ప్రధాన కార్యదర్శిగా ఇమ్మడి అఖిల్, కోశాధికారిగా పట్టురి రాకేష్ లు మండల నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు, రీజియన్ చైర్మన్లు పడకండి రవీందర్, సరాబు ఆంజనేయులు, మహిళా విభాగం అధ్యక్షురాలు మాదంశెట్టి వరూధిని,జిల్లా సేవాదళ్ విభాగం అధ్యక్షుడు నాగమళ్ళ సోమేశ్వర్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గజ్జి సంతోష్ కుమార్, స్టేట్ కౌన్సిల్ మెంబర్లు చారగొండ్ల సదానందం, బోనగిరి విద్యాసాగర్, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ శీలచంద్రశేఖర్, పాలకుర్తి పట్టణ అధ్యక్షులు రాపాక రఘు,రాపాక సుధాకర్, రాపాక సత్యనారాయణ, బజ్జూరి వేణుగోపాల్, ఇమ్మడి దామోదర్, వల్లబు లక్ష్మి నారాయణ, గంగిశెట్టి అనుజ, తమ్మి స్రవంతి, నంగునూరు మహేష్, రాపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

